నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
16 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

ఆదివారం 19 మార్చ్ 2023

## ఏప్రిల్ 5న చలో ఢిల్లీ

లక్షలాది కార్మిక సోదరులతో మహాధర్నా.
మోడీ కార్మిక,ప్రజావ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలి కే.రాజయ్య.




మిగతా 3లో

## కేంద్ర ప్రభుత్వ విధి విధానాలకు నిరసనగా ఆటో జాత

సిఐటియు తెలంగాణ రైతు కార్మిక సంఘ నాయకులు



మిగతా 3లో

## మహిళ అర్థిక అభ్యున్నతికి కృషి

జివిఆర్ ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుటుంబ శిక్షణ

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో జిన్నారంలో నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ మొదటి విడతగా 44 మంది మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు.త్వరలోనే వీరందరికీ కుట్టుమిషన్లు అందిస్తామని హామీ ఇచ్చారు.కుటుంబానికి తోడుగా స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందడంలో కుట్టు శిక్షణ సైతం ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. కుట్టు శిక్షణలో ఆధునాతన మెలకువలను నేర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు,నాయకోటి రాజేష్, భీమ్ రావ్, బి ఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా రైస్ మిల్లర్ల పరువు తీస్తున్న...
# శ్రీధర్ గుప్తాను విడిచేది లేదు

- 50కోట్ల విలువైన ధాన్యం ఏమైంది
- అసోసియేషన్ లో ఎలాంటి స్థానం లేదు?గతంలో నే బహిష్కరించం
- తన తప్పులు కప్పి పుచ్చుకోవడం కోసమే ఈ ఆరోపణలు
- అసత్య ఆరోపణలకు మూల్యం చెల్లించాల్సిందే
- 10కోట్ల పరువు నష్టం దవా వేస్తా
- మెదక్ జిల్లా రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షులు తోడుపునురి చంద్రపాల్



మెదక్ మేజర్ న్యూస్ : రైస్ ఇండస్ట్రీలో రాష్ట్రస్థాయిలో ముందుకెళ్తున్న మెదక్ జిల్లా రైస్ ఇండస్ట్రీని నర్సాపూర్ రైస్ మిల్లర్ శ్రీధర్ గుప్తా అసత్య ఆరోపణలు చేస్తూ రైస్ ఇండస్ట్రీని దిగజార్చే విదంగా వ్యవహరిస్తున్నడని అతని పై చర్యలు తప్పవని రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రపాల్ హెచ్చరించారు. శనివారం మెదక్ ఏరియా రైస్ మిల్ అసోసియేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా రైస్ ఇండస్ట్రీలో ఎన్నో జిల్లా రాష్ట్ర పదవులు చేపట్టి ఇప్పటికి మచ్చ లేని నాయకుడిగా పేరుతెచ్చుకున్నానని అలాంటి నా పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ జిల్లా రైస్ మిల్లర్ల పరువు కు నష్టం వాటిల్లేలా వ్యవహరిస్తూ రాష్ట్ర స్థాయిలో జిల్లా పరువు తీస్తున్న నర్సాపూర్ రైస్ మిల్లర్ శ్రీధర్ గుప్తా పై అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జిల్లా లో రబీ, ఖరిఫలలో 24 మెట్రిక్ టన్నుల ధాన్యం తీసుకెళ్లి లెక్కలు చెప్పకుండా ధాన్యం ఏమైందో నీ రైస్ మిల్లు నడిపించి ఎంత పొట్టు ,తావుడు, పరం అమ్మినవో నిరూపించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందరూ రైస్ మిల్లర్లు పనిచేస్తుంటే నీవొక్కడివే 20శాతం వాట కోసం జిల్లా లో రైస్ ఇండస్ట్రీ పరువు రచ్చకెక్కించవని ఆగ్రహం వ్యక్తంచేశారు. నీ తప్పులు కప్పి పుచ్చుకోవడానికి జిల్లా రైస్ మిల్లు అసోసియేషన్ ,జిల్లా సభ్యుల పై నా పై అసత్య ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలో రైస్ మిల్లర్ల భవన నిర్మాణం కోసం సుమారు 10 కోట్ల వరకు బ్యాంకులో ఉంచాము తప్ప ఎలాంటి దురుద్దేశం లేదని ఈ విషయం కార్యవర్గ సభ్యులకు తెలుసని వివరించారు. దీన్ని తెలుసుకోకుండా పిచ్చి పట్టి నోటికి ఎదివస్తే ఆది మాట్లాడడం సరికాదన్నారు.ఆ డబ్బులు మింగేశారని నా పరువుకు భంగం వాటిల్లేలా పోస్టులు పెట్టడం, సమావేశాలు ఏర్పాటు చేయడం హేయమైనదని దింట్లో ఎలాంటి పొరపాటు లేని నన్ను తలదించుకునేల చేసిన శ్రీధర్ గుప్తా పై 10కోట్ల పరువు నష్టం దవా వేస్తానని అన్నారు.

అలాగే అతని పై జిల్లా అధికారుల తో పాటు కమిషనర్ కు సైతం ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. జిల్లా సంఘం లో ఎలాంటి సభ్యత్వం లేని అనమకూడని గతంలోనే నర్సాపూర్ అసోసియేషన్ లోసభ్యత్వం సైతం తొలగించినట్లు పేర్కొన్నారు. నన్ను చంపిస్తానని బెదిరిస్తే భయపడేది లేదని అన్నింటికీ తెగించే మేము రాజకీయాల లో ఉన్నామని ఇలాంటి తాటాకు చప్పులకు బెదిరేదిలేదన్నారు. ఇప్పటికైనా వక్రబుద్ధి మార్చుకోవాలని నీవు న్నను వదిలిన నిన్ను విడిచేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో నర్సాపూర్ అధ్యక్షులు వెంకటేశం,రామయంపేట్ శ్రీనివాస్,మెదక్ సంతోష్ రెడ్డి, వెల్దుర్తి రమేష్ చందర్ తో పాటు వివిధ మండలాల అధ్యక్షులు ఉన్నారు.

## తూప్రాన్ మున్సిపల్ సర్వ సభ సమావేశం

మెదక్ జిల్లా.అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్




తూప్రాన్ సూర్య మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం సర్వసభ సర్వసమా సమావేశం నిర్వహించారు ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ పాల్గొన్నారు తూప్రాన్.పెద్ద చెరువులో బోటింగ్ ఏర్పాటు గురించి 12వ వార్డులో క్రీడా ప్రాణం కోసం ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీరామనవమి ఉత్సవాలను ప్రతి సంవత్సరంలాగా నిర్వహిస్తున్నట్లు తీర్మానించారు.పలు అభివృద్ధి పనులకు ఏకగ్రీవంగా తిరుమణించారు అంతకుముందు జిల్లా అడిషనల్ కలెక్టర్ 12 వ వార్డులో క్రీడా ప్రాణం పరిశీలించి మరియు పలు వార్డులలో అభివృద్ధి పనులు పరిశీలించారు ఈ కార్యక్రమంలో గడ స్పెషల్ ఆఫీసర్ ముత్యం రెడ్డి.ఆర్డీవో శ్యాంప్రకాష్. మున్సిపల్ చైర్మన్ రాఘువేంద్ర గౌడ్ వైస్ చైర్మన్ మండల శ్రీనివాస్ మున్సిపల్.కమిషనర్ మోహన్. మేనేజర్ రఘు. ఏ ఈ సాయిరాం.కౌన్సిలర్లు పాల్గొన్నారు

# సినీ సంగీత కళాకారులకు అమోర్ ఆస్పత్రిలో లైఫ్‌టైం ప్రివిలేజ్ కార్డులు అందజేత

● రెండు రోజుల పాటు పలు సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో ఉచిత వైద్యసేవలు ● లైఫ్‌టైం ప్రివిలేజ్ కార్డుతో జీవితాంతం పలు రకాల రాయితీలు ● మెడికల్ ప్లానెట్‌కు వచ్చినట్లుందన్న సంగీత దర్శకుడు కోటి ఆయన చేతుల మీదుగా ప్రివిలేజ్ కార్డు ఆవిష్కరణ



కూకట్ పల్లి, మేజర్ న్యూస్ : తెలుగు సినీ సంగీత రంగానికి అంతర్జాతీయ స్థాయిలోనూ గుర్తింపు వస్తోందని, ఇలాంటి తరుణంలో ఈ రంగానికి చెందిన కళాకారులను గుర్తించి, వారి ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు అమోర్ ఆస్పత్రి యాజమాన్యం ముందుకురావడం, పలు రకాల సదుపాయాలు కల్పించడం ముదావహమని ప్రముఖ సంగీత దర్శకుడు కోటి అన్నారు. నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన అమోర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో తెలుగు సినీ సంగీత కళాకారుల యూనియన్ సభ్యులు సుమారు 580 మందికి గురు, శుక్రవారాల్లో రెండు రోజుల పాటు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో పలు సూపర్ స్పెషాలిటీ కన్సల్టేషన్లతో పాటు వారందరికీ పలు రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. వీటితో పాటు తెలుగు సినీ సంగీత కళాకారుల యూనియన్ సభ్యులందరికీ లైఫ్టైం ప్రివిలేజ్ కార్డు అందించారు. ఈ కార్డును సంగీత దర్శకుడు కోటి చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్డు ద్వారా యూనియన్ సభ్యులందరికీ పలు రకాల సదుపాయాలు కల్పించారు. వీటిలో, కన్సల్టేషన్లు ఉచితంగా చేస్తూ, ఇన్వేషంట్లుగా చేరాల్సి వస్తే అన్నిరకాల సేవల మీద జీవితాంతం 50% రాయితీ అందిస్తున్నారు. అంతేకాక.. నగరంలోని ఏ ప్రాంతం నుంచైనా ఉచితంగా అంబులెన్సు సేవలు కల్పిస్తారు. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు కోటి మాట్లాడుతూ, ఈరోజు నాకు ఒక మెడికల్ ప్లానెట్ కి వచ్చినట్లు అనిపించింది. ఇంత అత్యాధునిక సదుపాయాలు, టెక్నాలజీతో ఉన్న ఆస్పత్రికి రావడంఎంతో బాగుంది. అసలు లోపలకు ప్రవేశించగానే వ్యాధి తగ్గిపోయేంత బాగుంది. డాక్టర్ కిశోర్ బి. రెడ్డికి శతకోటి ధన్యవాదాలు. కూకట్ పల్లి లాంటి సెంటర్లో ఇంత అత్యాధునిక సదుపాయాలున్న ఆస్పత్రిలో ప్రత్యేకరాయితీలను మా సంగీత కళాకారులకు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉంది. వైద్యులందరికీ మా అందరి తరఫున కృతజ్ఞతలు, ధన్యవాదాలు. చెన్నైలోని ఎంజీఆర్ ఆస్పత్రికి ఎవరు వెళ్లినా చికిత్స చేయించుకుని రావడమే తప్ప, మరణాల రేటు అన్నదే లేదు. అలాంటి వాతావరణం మళ్లీ అమోర్ ఆస్పత్రిలోనే చూస్తున్నాం అన్నారు. మరో ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ, అమోర్ ఆస్పత్రి సేవలను రాయితీ ధరలతో సినీ సంగీత కళాకారులకు అందిస్తున్న డాక్టర్ కిశోర్ బి రెడ్డికి ధన్యవాదాలు. సినీ సంగీత కళాకారులు, వాళ్ల కుటుంబాలకు ఇదెంతో సాయం అవుతుంది. ఏ సమస్య వచ్చినా చికిత్స చేయగల సమర్థులైన వైద్యులు, సదుపాయాలు అందుబాటులో ఉన్న ఈ ఆస్పత్రి సేవలను మావాళ్లు అందరూ వాడుకోవాలని కోరుకుంటున్నాను. ఎవరైనా ఇక్కడకు వస్తే, ఒక్కసారి ఇక్కడి వైద్యులు, సిబ్బంది, సదుపాయాలను చూస్తే మళ్లీ ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ఇక్కడకే రావాలని అనిపిస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సీఎండీ, ప్రముఖ ఆర్థో ఆంకాలజీ సర్జన్ డాక్టర్ కిశోర్ బి.రెడ్డి మాట్లాడుతూ, రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న సంస్కృతి, కళలను కాపాడుతున్నవారు సినీ కళాకారులే. అందులోనూ తెలుగు జాతికి అంతర్జాతీయ స్థాయిలో అత్యున్నత సినీ అవార్డైన ఆస్కార్ అవార్డును కూడా సినీ సంగీత కళాకారులే తీసుకొచ్చారు. అలాంటి వారిని కాపాడుకోవడం మా బాధ్యత. అందులో భాగంగానే తమ ఆరోగ్యాన్ని ఏమాత్రం లెక్క చేయకుండా కళామతల్లి సేవలోనే జీవితం గడుపుతున్న సినీ సంగీత కళాకారుల కోసం అమోర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈ రెండు రోజులు ఉచితంగా సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు నిర్వహించాం. వారికి భవిష్యత్తులో ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా కాపాడేందుకు వీలుగా యూనియన్ సభ్యులందరికీ లైఫ్టైం ప్రివిలేజి కార్డులు అందిస్తున్నాం. కళాకారులంతా ఈ సేవలను వినియోగించుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, కేఎం రాధాకృష్ణ, కళ్యాణ్ మాలిక్, తెలుగు సినీ సంగీత కళాకారుల యూనియన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, కార్యదర్శి కె.రామాచారి, ఉపాధ్యక్షుడు జైపాల్ రాజ్, కోశాధికారి రమణ, సంయుక్త కార్యదర్శి మాధవి పాల్గొన్నారు. వారితో పాటు అమోర్ ఆస్పత్రి వైస్ ప్రెసిడెంట్ పి.ఎన్. నాగేందర్ రావు, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జయశేఖర్, ఫెసిలిటీ డైరెక్టర్ డాక్టర్ సతీష్ పాల్గొన్నారు.

# ఘనంగా హమారా కిడ్స్ వార్షికోత్సవ వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బండారి లేఅవుట్, రోడ్ నెంబర్ –3బీ కమ్యూనిటీ హాల్ నందు హమారా కిడ్స్ 5వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పిల్లలా పలు సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుభవం కలిగిన ఉపాధ్యాయలతో మంచి విద్యను అందిస్తున్న హమారా కిడ్స్ స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు, ఆట పాటలతో క్రమశిక్షణతో ఉంటూ భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన హమారా కిడ్స్ స్కూల్ డైరెక్టర్ పదమజా అమర ప్రిన్సిపాల్ మాధవి, ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బండారి లేఅవుట్ బిఎల్ఎస్ఎస్ ప్రెసిడెంట్ నర్సింహా రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, పేరెంట్స్, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు రక్షణలో ఎమ్మెల్యే విఫలం

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజలకు రక్షణ కల్పించడంలో ఎమ్మెల్యే వివేకానంద పూర్తిగా విఫలమయ్యారని, 2018 ఎన్నికల సమయంలో ప్రజల ఇండ్ల మధ్య ఉన్న రసాయన ఫ్యాక్టరీలను వేరే చోటకు తరలిస్తామని మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే వివేక్ ఇచ్చిన హామీ ఏమైందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రశ్నించారు. జీడిమెట్లలో ఇటీవల మూసివేసిన కోపల్లి ఫార్మా పరిశ్రమ ఆవరణలో గురువారం రాత్రి భారీ శబ్దాలతో పేలుళ్లు సంభవించడంతో, పక్కనే ఉన్న మోడీ బిల్డర్స్ అపార్ట్మెంట్ వాసులు ఏం జరుగుతుందో తెలియక భయభ్రాంతులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శనివారం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మోడీ అపార్ట్మెంట్ వాసులతో మాట్లాడుతూ సంఘటన స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే సందర్శించిన తర్వాత కూడా మంటలు ఆర్పకపోవడం, సమస్య పరిష్కారం కాకపోవడం అత్యంత దారుణమని అన్నారు. అంతకుముందు సంబంధిత అధికారికి ఫోన్ చేసి తక్షణమే మంటలను ఆర్పేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇటువంటి పేలుళ్లు పునరావృతం కాకుండా కఠిన చర్యలు



తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోడీ బిల్డర్ అపార్ట్మెంట్ వాసులు, స్థానిక బిజెపి నాయకులు కంది శ్రీరాములు, గుబ్బల లక్ష్మీనారాయణ, బొబ్బ ప్రసాద్, మల్లేష్ గౌడ్, భీమరాజు, విజయేందర్ రెడ్డి, రమేష్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుధా రవిని పరామర్శించిన బిజెపి నేతలు



కే. పి. హెచ్. బీ.కాలనీ, మేజర్ న్యూస్: టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ మీద విచారణ చేయాలని గన్ పార్క్ వద్ద బండి సంజయ్ కుమార్ గారి దీక్షలో పోలిసుల జులూం, బండి సంజయ్ కుమార్ గారి దీక్షకు మద్దతుగా నిలిచిన తెలంగాణ బిజెపి ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యురాలు దేశబత్తుల సుధారవి తీవ్ర గాయాలు, హుటాహుటిన ఆమెను నాంపల్లి కేర్ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటికి పరామర్శింసించిన కూకట్పల్లి ఇంచార్జి నారాయణపేట పాలక్ మాధవరం కాంతారావు గారు, 115డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్, మైనారిటీ మోర్చా షేక్ షాజహాన్, సీనియర్ నాయకులు వై. పద్మయ్య, వినోద్ కుమార్ గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కవి సమ్మేళనం

ముషీరాబాద్, మేజర్‌న్యూస్ : చిక్కడపల్లి సిటీసెంట్రల్ లైబ్రరీలో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు శ్రీశోభకృత్‌నామ సంవత్సర ఉగాది కవిసమ్మేళనం నిర్వహిస్తుంది కామన్ డయాస్ సంస్థ . ఈమేరకు సంస్థ అధ్యక్షుడు తంగెళ్ళపల్లి కనకాచారి ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథిగా హైదరాబాద్ నగర గ్రంథాలయసంస్థ ఛైర్‌పర్సన్ కే.ప్రసన్నారామ్మూర్తి హాజరవుతారని తెలిపారు. 30మందికిపైగా కవులు పాల్గొంటారని, ఇటీవల నిర్వహించిన కవితల పోటీ విజేతలకు పురస్కారాలనుప్రదానం జరుగుతుంది. కవులకు సర్టిఫికేట్లు, సన్మానం ఉంటుందని తంగెళ్ళపల్లి తెలిపారు.

# కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ ర్యాలీని ప్రారంభించిన సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



శేరిలింగంపల్లి, మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలపై సిఐటియు తెలంగాణ రైతు సంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మహా ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ ఆ ర్యాలీకి అనుబంధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని చందానగర్ లేబర్ అడ్డా నుండి శనివారం మద్దూర్, కిసాన్ సంఘర్ష యాత్రను ప్రారంభించిన సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత ఎనిమిది ఎలుక దేశంలో అమలు చేస్తున్న కార్పొరేటర్ మతోన్మాద అనుకూల విధానాలను కార్మిక రైతు వ్యవసా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రజలకు చైతన్యం కల్పించేందుకు ఈ యాత్రను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఒకవైపు రైతు వ్యతిరేక విధానాల్లో మీస్తూ మరోవైపు కార్మిక చట్టాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని వారు అన్నారు. కార్మిక వాడలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం ఈఎస్ఐ పిఎఫ్ తదితర సౌకర్యాలను రోజురోజు తగ్గిస్తూ కార్మిక జీవితాలు మరింత దిగజారుతున్నాయని వారు తెలిపారు. ఈ యాత్ర ప్రధాన డిమాండ్ లైన కనీస వేతనం 26,000 పెంచాలని, రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, ధరల పెరుగుదలను అరికట్టి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు ధరలను అందుబాటులో ఉంచాలని, పెట్రోల్ గ్యాస్ డీజిల్ పై ధరలను అదువు చేయాలని తదితర డిమాండ్లతో ఈ యాత్ర రంగారెడ్డి వ్యాప్తంగా జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా నాయకులు చంద్రమోహన్, రుద్రకుమార్ శేర్లింగంపల్లి నాయకులు శోభన్, కృష్ణ, సంతోష్, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్  పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల్లోనే విద్య

## ఖమ్మంపల్లి గ్రామ ఉప సర్పంచ్ తుడుం శాంతమ్మ

మునిపల్లి, మేజర్న్యూస్ : ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల్లోనే విద్య అందుతుందని ఖమ్మంపల్లి గ్రామ ఉప సర్పంచ్ తుడుం శాంతమ్మ అన్నారు. మండలంలోని ఖమ్మంపల్లి ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫెడ్ ఫెస్టివల్ ను శనివారం నాడు గ్రామ ఉప సర్పంచ్ తుడుం శాంతమ్మ ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే వచ్చే నెలలో జరిగే వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని, పిల్లలను క్రమం తప్పకుండా స్కూల్ కు పంపాలని



ప్రధానోపాధ్యాయుడు ఎండి ఖంరోద్దిన్ తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం ఉప సర్పంచ్ శాంతమ్మ మాట్లాడుతూ సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, అందుకు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్ల లను చేర్పించేందుకు పిల్లల తల్లిదండ్రులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ నర్సింలు, గ్రామ నాయకులు సంగన్న, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వినయ్, గోపాల్, ప్రీతి, పీటీఎస్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# జేపీలను రెగ్యులరైజ్ చేయండి

## ప్రభుత్వానికి   సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీరుడి రాజు విజ్ఞప్తి



మునిపల్లి, మేజర్ న్యూస్ : జూనియర్ పంచాయతీలను రెగ్యులరైజ్ చేయాలని టీపీఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీరుడి రాజు ప్రభుత్వాన్ని కోరారు. ఈసందర్భంగా శనివారం నాడు మండలంలోని బుదేరా చౌరస్తాలో ఏర్పాటు చేసిన స్థానిక విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. వచ్చే నెల 12 ఏప్రిల్2023 నాటికి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషన్ కాలం ముగియనుందన్నారు. అందుకు ఈ ఏప్రిల్ 12వ తేదీ నాటికి నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలం పూర్తి అవుతుందని చెప్పారు. గడిచిన నాలుగు సంవత్సరాల కాలాన్ని సర్వీసుకాలంగా పరిగణలోకి తీసుకుంటూ రెగ్యులరైజ్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రతి కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో అమలు చేయడంతోపాటు పల్లెలను ప్రగతి వైపు నడిపిస్తున్నట్లు ఆయన వివరించారు. అదే విధంగా జేపీలను రెగ్యులరైజ్ చేస్తే తొమ్మి వేయిల కుటుంబాల్లో వెలుగులు నిండుతాయని, అందుకు ప్రభుత్వం స్పందించి జేపీ లను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# టిఎస్ పిఎస్ పేపర్ లీక్ పై సిపిఐ విచారణ జరపాలి

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ నియోజకవర్గం... టీఎస్ పిఎస్ పేపర్ లీక్ పై సిబిఐ విచారణ జరపాలని, ఢిల్లీ లిక్కర్ స్కాం లో ఎమ్మెల్సీ కవిత కోర్టులకు పోకుండా తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాల టిడిపి మెదక్ పార్లమెంట్ అబ్జర్వర్ ఇల్లందుల రమేష్ అన్నారు. శనివారం సంగారెడ్డిలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎకె గంగాధర్ రావు, జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ ఆర్. శ్రీనివాస్ గౌడ్ తో కలిసి అంబేద్కర్ విగ్రహం వద్ద కూరగాయల దుకాణ దారులకు ప్రజలకు, టిడిపి ప్రభుత్వ హాయంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేపర్ లీక్ లలో టిఆర్ఎస్ పార్టీ నేతల హస్తముందనీ బిఆర్ఎస్ పార్టీతోనే దేశ వ్యాప్తంగా కనుమరుగవడం ఖాయమన్నారు. ఢిల్లీ లిక్కర్స్ స్కాంలో ఎమ్మెల్సీ కవిత కోర్టుల చుట్టూ తిరగకుండా ఈ డి కి సహకరించి. నిర్దోషిగా బయటపడాలన్నారు. లిక్కర్ స్కాం పై చర్చించేందుకు మంత్రులంతా ఢిల్లీ వెళ్లడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తెలంగాణలో ప్రజల సమస్యల సతమతమవుతుంటే మంత్రులంతా ఢిల్లీలో ఏం చేస్తున్నారనీ ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి తెలంగాణ



రాష్ట్రమంతా ఉందని బిఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంటు అబసర్వర్ ఇల్లేందుల రమేష్, రాష్ట్ర పరిశీలకులు ఏ. కే గంగాధర్ రావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆర్. శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఆర్. నరేంద్ర చక్రవర్తి గౌడ్, బందెన్న గౌడ్, ప్రకాష్, మల్లేశం యాదవ్, నాగేంద్ర, హనుమంతారెడ్డి, మానేయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# ఏప్రిల్ 5న చలో ఢిల్లీ

లక్షలాది కార్మిక సోదరులతో మహాధర్నా...
మోడీ కార్మిక,ప్రజావ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలి కే.రాజయ్య...




గుమ్మడిదల మేజర్ న్యూస్:సిఐటియు ఆధ్వర్యంలో బొంతపల్లి కమాను వద్ద సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య మాట్లాడుతూ ఏప్రిల్ 5వ తారీఖు నాడు లక్షలాది మందితో డిల్లీ లో కార్మికుల,కర్షకులతో మహాధర్న నిర్వహిస్తున్నామని దీనిని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.మోడీ కార్మిక, ప్రజా,కర్షక వ్యతిరేక విధానాలను విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం ప్రజల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం కావట్లేదని అన్నారు.తక్షణమే లేబర్ కోడులను రద్దు చేయాలని అన్నారు,కాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు, ప్రైవేటీకరణ విధానాలు మానుకోవాలని అన్నారు, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని కోరారు, మతోన్మాద విధానాలను ఉపసంహరించుకోవాలని కోరారు.మోడీ విధానాలను ప్రజలు చైతన్యవంతంగా తిప్పి కొట్టాలని విజ్ఞప్తి చేశారు. రైతు సమస్యలు పరిష్కారం చేయాలని,ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీధర్ రావు, వెంకటేష్ గౌడ్, వీరేశం, హుస్సేన్ ,రవి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధి విధానాలకు నిరసనగా ఆటో జాత

## సిఐటియు తెలంగాణ రైతు కార్మిక సంఘ నాయకులు

రామయంపేట మేజర్ న్యూస్ : సిఐటియు తెలంగాణ రైతు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం నిజాంపేట మండల కేంద్రంలో ఆటో జాత ప్రచార యాత్ర ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం గత ఎనిమిది నెలలుగా దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాలను రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధిలో హామీ పథకంలో బడ్జెట్ తగ్గివ్వడంతో ఉపాధి కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. మోదీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల అనుకూల విధానాల వల్లకార్మికులు,రైతులు, వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బ తింటున్నాయి. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆటో జాత ప్రారంభించామన్నారు. ఈ ఆటో జాత జిల్లాలోని 21 మండలాలు చుట్టేసుకొని 20 తారీకు రోజు ముగింపు చేస్తామన్నారు. ఈ



కార్యక్రమాని అన్ని రంగాల కార్మికులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బస్వరాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం, సిఐటియు మండల కన్వీనర్ నీలం బాబు, వ్యవసాయ మండల కన్వీనర్ పంజా ఎల్లం, హమాలి కార్మికులు నర్సింలు, ప్రశాంత్,ఎల్ల స్వామి, పారిశుద్ధ కార్మికులు రవి, ఇందిరా, మైసయ్య,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో  పుస్తె మట్టెలు అందజేత

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండల పరిధిలోని నార్లపూర్ గ్రామానికి చెందిన మిరుదొడ్డి బాబు–లక్ష్మి,ల కూతుర్తె రేణుక వివాహానికి మైనంపల్లి సోషల్ సర్వీస్ ద్వారా శనివారం జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ సన్నిహితుల చేతులో మీదుగా పుస్తె మట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద వధువు వివాహాలకు మైనంపల్లి ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలతో పాటు పుస్తె మట్టేలను అందజేస్తున్న మైనంపల్లి హనుమంతరావుకు మండల జడ్పిటిసి పంజా విజయ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామఎంపీటీసీ రాజిరెడ్డి, ఉపసర్పంచ్ సంజీవులు,మధు, గరుగుల శ్రీనివాస్, జాల పోచయ్య,జిపి స్వామి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉద్యమకారుడు అనంతగిరి యాదవ్

జిన్నారం మేజర్ న్యూస్:పెద్దమ్మ గూడెం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు యువత నాయకుడు అనంతగిరి యాదవ్ శనివారం పటాన్చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ని కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీ మాజీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి సమక్షంలో కాట శ్రీనివాస్ గౌడ్ అనంతగిరి యాదవ్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత నాయకులతో కలిసి కృషి చేస్తానని అనంతగిరి యాదవ్ పేర్కొన్నారు.

అనంతగిరి యాదవ్ తో పాటు పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



# కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా



సంగారెడ్డి సూర్య మెజర్ న్యూస్ నియోజకవర్గం : బీజేపీ సంగారెడ్డి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పార్టీ నాయకులతో కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు యం. నరేందర్ రెడ్డి. నియోజకవర్గ ఇన్చార్జ్ దేశ్పాండే మాట్లాడుతూ టి ఎస్పి ఎస్ సి .అధికారులు తెలంగాణ ప్రభుత్వ వైఫల్యం కారణంగా లక్షలాదిమంది నిరుద్యోగులు జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయి కేవలం బిఆర్ఎస్ నాయకుల అనుచరుల కొరకు మరియు బిఆర్ఎస్ పార్టీ రక్తసంబంధీకులకు ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ యొక్క పరీక్ష పత్రాలను లీకే చేయడం జరిగింది కాబట్టి పరీక్ష పత్రాల లీకేజీ వ్యవహారంలో మంత్రులు కేటీఆర్ సబితమ్మ సహా పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులందరూ వెంటనే రాజీనామా చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు యం. నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హన్మంతు రెడ్డి ,కోవూరు సంగమేశ్వర,గోదావరి అంజిరెడ్డి,జగన్నాథ్,జనార్ధన్ రెడ్డి, పోచారం రాములు,సత్యనారాయణ ఎడ్ల రమేష్, సార కృష్ణ, రావు ,శివరాజ్ పాటిల్, ఆశ్వంత,మురలీధర్ రెడ్డి,రవి శంకర్,నర్సింహ రెడ్డి,ఆకుల సాయి కుమార్, సురేందర్,రమేష్ ఠకుర్, ఎల్లయ్య,సదానంద చారీ,మోహన్ రెడ్డి,ఈశ్వరి,వనజ, మీన , నాగారం సంతోష్ ,విక్రమ్ శంకర్,వినోద్,దేవేందర్, అంజనెలు, చందు, సాయి కిరణ్, అవన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



అమీన్ పూర్ మేజర్ న్యూస్ ; నియోజకవర్గంలో నూతన దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని రూపా శ్రీ కౌంటీ కాలనీ ఎదురుగా నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం, అష్టలక్ష్మి దేవాలయ నిర్మాణ పనులకు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, కౌన్సిలర్లు చంద్రకళ గోపాల్, కల్పన ఉపేందర్ రెడ్డి, బోయిని బాలమణి బాలరాజు, నవనీత జగదీష్, బిజిలి రాజు, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బాల్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, యునుస్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, మహిపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు కొల్లూరి యాదగిరి, ఆంజనేయులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంట ప్రదర్శన క్షేత్రం



కోహెడ మేజర్ న్యూస్:మండలం తీగలకుంటపల్లి గ్రామం లో సిపి సీడ్స్ వారి ఆధ్వర్యంలో మొక్కజొన్న పంట పై శనివారం ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు ఈ సందర్భంగా కంపెనీ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెతుకు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మంచి నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకుని అధిక దిగుబడులను పొందాలన్నారు(సిపి 508) అన్ని కాలాలకు సరియగు విత్తన మని పలు రకాల తెగులు తట్టుకునే శక్తి ఉందన్నారు గ్రామానికి చెందిన రైతు మెతుకు రాజిరెడ్డి పొలంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల తో పాటు 75 మంది రైతులు పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్దే చేయడమే లక్ష్యం

జడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్



మునిపల్లి, మేజర్ న్యూస్ : గ్రామాలను అభివృద్దే చేయడమే లక్ష్యమని మునిపల్లి జడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను శనివారం నాడు జడ్పీటీసీ పైతర మీనాక్షి ప్రారంభించారు. ఈసందర్భంగాజడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్నదే సీఎం కేసీఆర్ ధ్యేయమన్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సహకారంతో మండలాన్నిఅన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీరాష్ట్ర నాయకుడు పైతరసాయికుమార్, మాజీ ఎంపీపీ చంద్రన్న, బిఆర్ఎస్ మండల యువ నాయకుడు తాటిపల్లి మల్లేశం, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంగమేశ్వర్, ఖమ్మం పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాణయ్య, గ్రామ రైతుబంధు సమితి అధ్యక్షుడు చంద్రన్న గ్రామ ఉపసర్పంచ్ రాజు, పంచాయతీ కార్యదర్శి రవి, నాయకులు గంజి వీరన్న , బిఆర్ఎస్ పార్టీ నాయకులు వీరన్న, శంకరన్న , మన్నే అశోక్, దత్తు, లింగం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపూర్ గ్రామంలో 25 మహిళలకు వడ్డీ లేని రుణాలు



తూప్రాన్ సూర్య మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో ని 25 మహిళా సమైక్య గ్రూపులకు 10 లక్షల 82 వేల 930 రూపాయల వడ్డీ లేని రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు సర్పంచ్ మహాదేవి నవీన్ యాదవ్, ఎంపీటీసీ పంజాల వెంకటమ్మ, ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ లు తెలిపారు. గ్రామ సమైక్య భవనంలో శనివారం మహిళలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. 25 మహిళా సమైక్య గ్రూపులకు సంబంధించిన వడ్డీ లేని రుణాల ప్రోస్డింగ్ కాపీలను ప్రజా ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను తీసుకొచ్చిందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు ప్రత్యేక సహకారంతో మల్కాపూర్ కు పోస్ట్ ఆఫీస్ మంజూరు అయిందన్న విషయాన్ని వారు గుర్తు చేశారు. ప్రభుత్వ రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకుని స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని వారు సూచించారు.

# సెయింట్ ఆంథోని మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఎతనిక్ డే వేడుకలు



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్ సెయింట్ ఆంథోనీస్ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు శనివారం నాడు సంప్రదాయ వస్త్రధారణంలో వచ్చి ఎతనిక్ డే నులు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు విద్యార్థ-అందరు విభిన్న సంస్కృతులు ప్రతిబింబించేలా వస్త్రధారణతో కనువిందు చేశారు. ఈ వేడుకలో ట్రడిన్షర్ ఫ్యాషన్ వాక్ మరియు నృత్య పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో అందరు ఉత్సాహంగా పాల్గొన్నారు. ట్రడిన్షల్ ఫ్యాషన్ వాక్, నృత్యాల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఫోటోసెషన్లు, సెల్ఫీలతో ఆ ప్రాంగణం అంతా కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ విజయ్ రెడ్డిగారు, స్కూల్ వైస్ (పిన్సిపల్ అరుణ రెడ్డి, అకాడమిక్ కౌన్సెలర్ క్రిష్ణ కుమారి , ప్రిన్సిపాల్ జవహర్ మరియు అధ్యాపక బృంధం, విద్యార్థినులు తదితరులు ఆనందంగా పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్‌లో సామూహిక సీమంతాలు



రామాయపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోనిఅంగన్వాడీ 4,5 సెంటర్ లలో శనివారం సామూహిక సీమంతాలు, అన్నప్రాసన,అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6నెలల పిల్లలకు అన్నప్రాసన 7 నెలల గర్భిణీ లకు సీమంతాల తోపాటు ఐదు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించామన్నారు. తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడి పిల్లలకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ లహరి రెడ్డి, ఐసిడిసి సూపర్వైజర్ లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు రేణుక,దుర్గేశ్వరి, ఆయాలు రాజేశ్వరి,లలిత,గర్భిణీ లు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24న తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో టై బజార్ వేలం పాట

తూప్రాన్ సూర్య మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలో ప్రతి మంగళవారం సంత నిర్వహించడం జరుగుతుంది .కాబట్టి టైం బజార్ వేలం ఉంటుందని మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు. అలాగే వేలంపాటలో పాల్గొనవలసిన వారు ముందుగా 50వేల రూపాయలు డిపాజిట్ చేయాలని డిపాజిట్ చేసిన వారు మాత్రమే ఈ వేలంపాటలో పాల్గొనాలని. వేలంపాటలో ఎవరు ఎక్కువ పాడితే .వారికే వస్తుందని ప్రభుత్వం నిర్వహించిన వేలంపాట తక్కువ వచ్చినట్టే రద్దు చేయబడుతుంది. ప్రభుత్వ నిర్ణయం కంటే ఎక్కువ పాడిన వారికి. టైం బజార్ వర్తిస్తుంది. మున్సిపల్ కమిషన్ తెలిపారు. ఈ టైం బజార్ వేలం పాటలు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు,

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



మర్కుక్ మేజర్ న్యూస్: ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని శాసన మండలి సభ్యులు వంటేరు యాదవ రెడ్డి , ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. మర్కుక్ మండలంలోని పాతూర్ గ్రామానికి చెందిన గాజా పుల్లే సత్తయ్య కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది, మృతుడు పుల్లే సత్తయ్య కు టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం శనివారం బిఆర్ఎస్ పార్టీ నుండి 2 లక్షల లక్షల ప్రమాద బీమా చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితుల కుటుంబాలను ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు, ప్రభుత్వం ఎప్పుడు ప్రజా క్షేమం గా పనిచేస్తుందని చెప్పారు, బిఆర్ఎస్ పార్టీలోని ప్రతి కార్యకర్త కు కుటుంబానికి పార్టీ ముఖ్యమంత్రి కేసీఅర్ అండగా ఉంటరని చెప్పారు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పలు చర్యలు తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ప్రమాద బీమా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాల మాదిరిగానే దేశానికి దిక్సూచి మారిందన్నారు, ముఖ్యమంత్రి కేసీఅర్ గారు బారాస కార్యకర్తల శ్రేయస్సు కోసం 2లక్షల ప్రమాద భీమ లాంటి సౌకార్యాన్ని కల్పించారన్నారు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గౌరవంగా జీవించేందుకు అనేక పథకాలను పార్టీ అమలు చేస్తుందని చెప్పారు , కార్యకర్తలను కాపాడుకునేది ఒక్క బిఆర్ఎస్ పార్టీ మాత్రమే అన్నారు, వేరే ఇతర పార్టీలు ఇట్లాంటి ప్రమాద బీమా కానీ కార్యకర్తల గురించి ఎలాంటి వాటిని ఇవ్వలే ఇవ్వడం లేదన్నారు, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన మేరకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవాలన్న మేరకే ఈరోజు మృతుని కుటుంబానీ 2లక్షల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది, ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు, , కార్యకర్తలకు అండగా బారాస పార్టీ ఉంటుందనన్నారు. ఈ కార్యక్రమంలొ మర్కూక్ జడ్పిటిసి యంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, ఎంపిపి పాండు గౌడ్,వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, సర్పంచ్ అరుణ నర్సింలు,బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేశ్ ముదిరాజ్,మర్కూక్ మండల్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కృష్ణ, సీనియర్ నాయకులు శివా రెడ్డి, కనకయ్య, కృష్ణ, కుమార్, రమేష్,కరుణాకర్ యువజన విభాగం అధ్యక్షుడు కుమార్,స్వామి,బలరాం,ప్రశాంత్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# కుంటలను గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలి

## కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ అధికారులను ఆదేశించిన చీఫ్ ఇంజనీర్

సిద్దిపేట ప్రతినిది,మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని కొమురవేల్లి మండలం లోని కుంటలను కబ్జా కాకుండా ఎల్టీఎఫ్ హద్దులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చీఫ్ ఇంజనీర్ రెవెన్యూ అధికారులను ఆదేశించినట్టు సిద్దిపేట సీసీఆర్ జిల్లా కో ఆర్డినెటర్ గుండ్ల శివచంద్రం శనివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. కొమురవేల్లి మండలం కిష్టంపెట్ గ్రామానికి సంబంధించి సీసీఆర్ సభ్యులు రికార్డుల తనీఖీలతో పాటు కుంటలపై అందించిన నివేదిక ఆధారంగా మండలం లోని పొన్నం వారి కుంట సర్వే నంబర్ 274 విస్తీర్ణం 1.3800 ఎకరాలు,లింగంపల్లి కుంట సర్వే నంబర్ 276 విస్తీర్ణం 3.0500 ఎకరాలు,మాదిపెల్లి కుంట సర్వే నంబర్ 392 విస్తీర్ణం 0.3000ఎకరాలు, శ్రీరాములవారి కుంట సర్వే నంబర్ 439 విస్తీర్ణం 1.1200 ఎకరాలు దంతెల కుంట సర్వే నంబర్ 468 విస్తీర్ణం 2.1200 ఎకరాలు. ఉండాలని కాని కుంటలు కబ్జా లకు గురవ్వడం ఆవేదన కలిగిస్తుందని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఏ (జి) ప్రకారం పౌరులందరికీ చెరువులు కుంటలు అడవులు సహజ వనరులు, పర్యావరణ పరిరక్షణ ఒక బాధ్యత ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో కుంటలు కబ్జాలకు గురైన విషయాన్ని జిల్లా కలెక్టర్, ఇంజనీరింగ్ చీఫ్ ఇరిగేషన్ గజ్వేల్ సర్కిల్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇరిగేషన్ అధికారులు కుంటలను గుర్తించి రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఎఫ్ టి ఎల్ హద్దుల నిర్ణయించాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఇది సీసీఆర్ సంస్థ విజయమని ప్రజల విజయమని అన్నారు.

# ఇంటికే భద్రాచల రాముడి తలంబ్రాలు



సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్ : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని భద్రాచలం దేవాలయంలో ప్రతి ఏటా నిర్వహించే భద్రాచల శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవ తలంబ్రాలను సిద్దిపేట ప్రాంత ప్రజలకు ఆర్టీసీ కార్గో సర్వీసు ద్వారా ఇంటికి అందజేయనున్నట్లు సిద్దిపేట డిపో మేనేజర్ వై.సుఖేందర్ రెడ్డి తెలిపారు. భద్రాచలం వెళ్లలేని వారు శ్రీరాముడి కళ్యాణ మహోత్సవ తలంబ్రాలు కావాలనే భక్తులు కేవలం రూపాయలు 116/- చెల్లిస్తే ఆర్టీసీ కార్గో సర్వీస్ ద్వారా ఇంటికే వస్తాయని తెలిపారు.అవసరమైన వారు సిద్దిపేట డిపోలో కానీ కార్గో కౌంటర్లో కానీ సంప్రదించాలని తెలిపారు.ఏదైనా ఒక కాలనీలో కానీ ప్రభుత్వ కార్యాలయంలో కానీ 30 మంది ప్రతినిధులు తీసుకోవడానికి సుముఖంగా ఉన్నచో ఆర్ టి సి ప్రతినిధి స్వయంగా వచ్చి తీసుకుంటారని అన్నారు. శ్రీరాముడి భక్తులు తమ ఇంటి వద్దనే ఉండి శ్రీరాముడి ఆశీస్సులు పొందాలని,ఆర్టీసీ కల్పించిన ఈ అవకాశాన్ని సిద్దిపేట పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు నంబర్ల ను సంప్రదించాలని సూచించారు.

7382875119, 9154298660, 8340951329.

# ఈనెల 20 లోగా దరఖాస్తు చేసుకోవాలి



కొండపాక మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశానికి ఈనెల 20 తేదీ వరకు పొడిగించినట్లు కొండపాక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శశిధర్ ఒక ప్రకటన తెలిపారు దరఖాస్తు చేసుకోనే ఆసక్తిగల విద్యార్థి విద్యార్థులు వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సీపీఐ నాయకులు



చేర్యాల , మేజర్ న్యూస్.. మండల కేంద్రానికి చెందిన తుంగ లత-నాగేశ్వర్ ల కుమార్తె పూజ-భిక్షపతి గౌడ్ వివాహ వేడుకలు మండల కేంద్రంలోని కళ్యాణి గార్డెన్ లో శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సీపీఐ మండల సహాయ కార్యదర్శి బండారి సిద్దులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు బెక్కంటి సంపత్, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు పొన్నబోయిన మమత, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ముంజ గోపి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గూడెపు సుదర్శన్, ఏఐటీయూసీ మోటార్ వెహికల్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చింతల బాబు, మండల నాయకులు ముస్త్యాల శంకరయ్య, గూడెపు పెంటయ్య, చేరాల స్వామి దాసు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



మర్కుక్ మేజర్ న్యూస్ : మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో లెంకల బాలు ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు, సేవా రత్న అవార్డు గ్రహీత మేకల కనకయ్య ముదిరాజ్ శనివారం నాడు మృతుడు లెంకల బాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 5 వేల ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షుడు మురళి , టిఆర్ఎస్ బిసి సెల్ ఉప అధ్యక్షుడు అజయ్ ,నర్సింలు, కొట్టాల మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణాఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండల్ దామర్ గిద్ద గ్రామ శివారులోనీ పురాతన వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఏకాదశి సందర్భంగ పురాతన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ భగవంతుని ఆశీర్వాదం తీసుకొని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడు బాగుండాలని కోరుకున్న టిపిసిసి ఉపాధ్యక్షులు డా.పట్లోళ్ళ సంజీవరెడ్డి వారి వెంట మండల నేతలు మాజీ సర్పంచ్ మనోహర్ పాటిల్ సర్పంచ్ అనిత గుండెరావ్ పాటిల్ సర్పంచ్ శంకర్ పటేల్ నియోజకవర్గ రైతు సాధన సమితి అధ్యక్షులు జ్ఞానేశ్వర్ పాటిల్ యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బి.రాజు దత్తు రావు హన్మంత్ రావు జ్ఞానేశ్వర్ సాయి బాబా కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీశ్రీశ్రీ భ్రమరాంభిక మల్లికార్జున స్వామి వారి జాతర కు 1,00,000 రూపాయలు విరాళం అందజేసిన – కాట శ్రీనివాస్ గౌడ్

రామచంద్రపరం మేజర్ న్యూస్ : పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో కుర్మ సంఘం ఆధ్వర్యంలో తేది 25-03-2023 నుండి 28-03-2023 వరకు జరగబోయే శ్రీశ్రీశ్రీ భ్రమరాంభిక మల్లికార్జున స్వామి జాతర ఉత్సవానికి 1,00,000 రూపాయలు విరాళం అందజేసిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్.

ఈ కార్యాక్రమంలో శ్రీశైలం, కె శ్రీనివాస్, విజయ్, ఓ శ్రీనివాస్, మహేందర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు

# మహిళల ఆర్థిక అభివృద్ధికె వడ్డీ లేని రుణాలు



చేగుంట మేజర్ న్యూస్:- తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరూ ఆర్థికంగా ఎదగాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తోందని చేగుంట ఎం.పీ.పీ మాసుల శ్రీనివాస్, జెడ్.పి .టి .సి ముదాం శ్రీనివాస్ లు అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని ,ప్రభుత్వం మహిళా గ్రూపులకు చెల్లించిన వడ్డీ డబ్బు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం పెట్టుబడి కోసం, ఇతర అవసరాల కోసం అధిక వడ్డీలకు ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకొని ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారన్నారు. మహిళా గ్రూపులు ఏర్పడిన తర్వాత వారిలో పూర్తి చైతన్యం వచ్చిందని అన్నారు. బ్యాంక్ అంటే తెలియని మహిళలు, నేడు ప్రతిరోజు వారితోనే బ్యాంకులు నిండిపోతున్నాయి అనడంలో సందేహం లేదన్నారు. మహిళలు మండల, గ్రామ సమైక్యలుగా ఏర్పడి బ్యాంకుల నుండి లక్షలాది రూపాయలు ఎలాంటి షరతులు లేకుండా రుణాలను పొందగలుగుతున్నారని అన్నారు.సక్రమంగా తిరిగి చెల్లించిన వారికి ప్రభుత్వమే వడ్డీ డబ్బులను చెల్లిస్తోందని తెలిపారు. ఉచితంగా బ్యాంకుల ద్వారా రుణాలను పొందుతున్న మహిళలు వాటిని సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా ఎదుగుతూ ,కుటుంబాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. కుటుంబంలో డబ్బు మగవారి వద్ద కన్నా, ఆడవారి వద్ద ఉంటేనే సద్వినియోగం అవుతుందన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్షను వారు నెరవేరుస్తున్నారన్నారు. మహిళలు విద్యావంతులు, చైతన్యవంతం అయితే ఆ సమాజం సంక్షేమ మార్గంలో పయనిస్తుందని తెలిపారు. తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తూ వడ్డీ లేని రుణాలకు అర్హత పొంది లాభపడాలన్నారు .గ్రూపుల వారిగా, వ్యక్తిగతంగా అనేకరకాల వ్యాపారాలను చేస్తూ ఆర్థిక అభివృద్ధిని సాధించగలుగుతున్నారన్నారు. మండలంలో 912 గ్రూపులు ఉండగా వాటిలో 766 గ్రూపులు 2018 -19 ,

2019-20 సంవత్సరాలకు గాను వడ్డీ లేని రుణాలకు అర్హత సాధించి ,రెండు కోట్ల 38 లక్షల పైగా వారు చెల్లించిన వడ్డీ డబ్బులను తిరిగి పొందగలుగుతున్నారని తెలిపారు.మిగతావారు కూడా సక్రమంగా బ్యాంకులకు ఋణాలను తిరిగి చెల్లిస్తూ, వడ్డీ లేని రుణాలకు ఎంపిక అయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ.ఎం లక్ష్మీనరసమ్మ ,మండల సమాఖ్య అధ్యక్షురాలు సునీత, మండలంలోని వివిధ గ్రామాల సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలు స్వాధీనం

పాపన్నపేట మేజర్ న్యూస్: అక్రమంగా మట్టి తరలిస్తున్న ఒక టిప్పర్, జెసిబి ని స్వాధీనం చేసుకున్నట్లు పాపన్నపేట ఇంచార్జ్ డిప్యూటీ తహసిల్దార్ మధు వెల్లడించారు. అనంతరంపాపన్నపేట పోలీసులకు అప్పగించినట్లు ఆయన వెల్లడించారు. మిన్పూర్ సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో వాటిని స్వాధీనం చేసుకొని పోలీసులకు అప్పగించామన్నారు. నిబంధనల కతీతంగా మట్టి తరలిస్తే వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఆయన పేర్కొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

పాపన్నపేట మేజర్ న్యూస్: మండల పరిధిలోని కొడపాక గ్రామానికి చెందిన శివరాములు (45 )గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు పాపన్నపేట విజయకుమార్ తెలిపారు. ఆయన కథనం మేరకు మేరకు కొడపాక గ్రామానికి చెందిన శివరాములు గత కొంతకాలంగా మద్యానికి బానిస అయ్యాడు, ఈ విషయమై అతని భార్య శ్యామల జోక్యం చేసుకుంటూ మద్యానికి బానిస ఐ ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని ఎప్పుడు చెబుతుండేది, దీంతో మద్యాన్ని వదులుకోలేక భార్య మాట కాదనలేక జీవితంపై విరక్తి చెంది శుక్రవారం సాయంత్రం తమ ఇంట్లో గుర్తు తెలియని పురుగుల మందు తాగాడు ,అదే సమయంలో పొలం నుండి ఇంటికి వచ్చిన అతడి భార్య శ్యామల చికిత్స నిమిత్తం మెదక్ తరలించి అక్కడి నుంచి హైదరాబాద్ తరలించగా హైదరాబాద్లో చికిత్స పొందు శనివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో మృతి చెందాడు. ఈ విషయమై ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ఇరువురు కుమారులు ఉన్నారు.

# మైనారిటీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు

**మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి**



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపల్ కార్యాలయంలో శనివారం నాడు దుబ్బాక మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో మైనార్టీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి దుబ్బాక యూనియన్ బ్యాంక్ మేనేజర్ మనోజ్ రావి, ఎస్బిఐ మేనేజర్ అజయ్ కుమార్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని రెండు యూనిట్లకు 278 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 150 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.

# మృతుల కుటుంబాలకు బియ్యం అందజేసిన కత్తి కార్తీక గౌడ్



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక మండలపరిధిలోని రామక్కపెట,గ్రామంలో చింతల నాగయ్య పారిశుద్ధ కార్మికుడు (62) అనారోగ్యంతోచింతల దుబ్బ రాజం 55 గుంటి రాజమల్లు 60మృతి చెందిన విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం 25 కే జి ల బియ్యాన్ని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్త దేవి రెడ్డి (బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దుబ్బాక)ఐరెని సాయితేజ గౌడ్,బాలకిషన్(వార్డు మెంబర్),సి హెచ్ శ్రీకాంత్,సి హెచ్ మహేష్, పయ్యావుల ఎల్లం, సిద్దుల రాజు,లక్ష్మణ్, శేకరం తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ బొల్లారం పురపాలక సంఘంకి ప్రజలు కృషి చేయాలి మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్: బొల్లారం పురపాలక సంఘంలో పరిసరాల పరిశుభ్రతపై స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న స్వచ్ఛ సర్వేక్షన్ ప్రక్రియలో భాగంగా శనివారం జ్యోతినగర్'లో స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టారు. బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు,మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు,కాలనీవాసులు, మహిళలు చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేశారు. పొగైన చెత్తను తొలగించి ప్రదేశాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగస్తులు కావాలని పిలుపునిచ్చారు.స్వచ్ఛ మున్సిపాలిటీకి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శేఖర్, వెంకటేష్, సాయి,కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను పరిశీలించిన పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్: పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఇసుక పాయల తండాలో వేస్తున్న సిసి రోడ్డు పనులను శనివారం సాయంత్రం పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ పరిశీలించారు.. ట్రైబల్ ఎస్డీఎఫ్ నిధులతో 35 లక్షల రూపాయలతో ఇసుకపాయల తండాలో సిసి రోడ్లు నిర్మిస్తున్నట్లు ఆయన వివరించారు.. అన్ని గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణ పనులు తొందరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.. ఆయన వెంట పి అర్ డి శ్రీనివాస్ మండల రైతు బంధు అధ్యక్షుడు సురేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ కంట్రపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్త తండా గ్రామానికి చెందిన సక్రయ నాయక్ రవీందర్ నాయక్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అలాగే కల్హేర్ మండలంలోని రాపర్తి గ్రామానికి చెందిన పపైల లింగమయ్య కుమారుడి రిసెప్షన్ కి హాజరై నూతన జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో కల్హేర్ జెడ్పిటిసి నరసింహారెడ్డి మండల రైతు బంధు అధ్యక్షులు దుర్గారెడ్డి జెడ్పి కోఆప్షన్ సభ్యులు ఆలి పిఎసిఎస్ చైర్మెన్ సంగారెడ్డి వారి వెంట నాయకులు పున్నయ్య రాపర్తి సర్పంచ్ శ్రావణ్ సంగేపు దుర్గారెడ్డి నాయకులు సంగారెడ్డి పాత్రికేయులు భూమయ్య తదితరులు పాల్గొన్నారు

# వివాహ వేడుకల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండల్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు లొండే నర్సింలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షులు డా.పట్లోళ్ళ సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జెడ్పీటిసి సర్దార్ భూమా రెడ్డి కుర్రె శ్రీనివాస్ రెడ్డి రాజు సెట్ మహిపతి మాలప్ప ఈశ్వరప్ప విఠల్ రెడ్డి ఎంపీటీసీ ప్రవీణ్ అశోక్ సర్పంచ్ అనిత గుండెరావ్ పాటిల్ జైపాల్ రెడ్డి అశోక్ రాములు నియోజకవర్గం రైతు సాధన సమితి అధ్యక్షులు జ్ఞానేశ్వర్ పాటిల్ యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బి.రాజు వెంకట్ నగేష్ నావనాథ్ లక్ష్మణ్ నాయక్ బీరావ్ పటేల్ కర్ణం నవనాథ్ పాటిల్ హన్మరెడ్డి ఆడివప్ప అనీబధన్ సంతోష్ సాయిలు నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఒకరి రిమాండ్

తూప్రాన్ సూర్య మేజర్ న్యూస్ : తుఫాన్ మున్సిపాలిటీ పరిధిలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన ఆంజనేయులు ఈనెల 11 నుంచి కనబడకపోవడంతో ఆంజనేయులు భార్య మన్నే పద్మ శివంపేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇయ్యగా కేసు నమోదు చేశారు.తూప్రాన్ డిఎస్పి వివరాల ప్రకారం ఈనెల 13న ఆంజనేయులు మృత దేహం శివంపేట మండలం దొంతి గ్రామ శివారులో కుందాల చెరువు వద్ద గాయాలతో లభించింది గుండా గళ బాబు అలియాస్ బాలిరెడ్డి, గ్రామం కానుకుంట మండల గుమ్మడిదల. ఈనెల 11న మృతుడు నేరస్తుడు కలిసి ఒకే స్థలంలో ఉన్నట్టుగా తెలియడంతో శనివారం నాడు నేరస్తుడైన గుండాగళ్ళ బాబు ను అదుపులోకి తీసుకొని విచారించగా ఆంజనేయులు గతంలో అప్పు తీసుకున్న 96 వేల రూపాయలను ఇవ్వకపోవడంతోని కక్షగట్టి చంపాలని పథకం ప్రకారం ఈనెల 11వ తేదీన సాయంత్రం దొంతి గ్రామ శివారులో మద్యం తాగించి మద్యం మత్తులో అక్కడే ఉన్నా బండరాయితో కొట్టి చంపినాడు. చనిపోయిన ఆంజనేయులు వద్దనుండి ఒక సెల్ ఫోన్ బజాజ్ మోటార్ సైకిల్ తీసుకొని ములుగు లోని అతని స్నేహితుని ఇంటి వద్ద దాచిపెట్టి ఉండగా ఈ నెల 18 నాడు వెళ్లి నేరస్తుడిని అదుపులోకి తీసుకొని అతన్ని విచారించి, సెల్ ఫోను మరియు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ సిఐ శ్రీధర్ ఎస్సై రవి ఐడి పార్టీ వెంకట్ ప్రశాంత్ గోవర్ధన్ డిఎస్పి అభినందించారు.

# బెజ్జంకి ఎస్ఐగా ప్రవీణ్ రాజ్




బెజ్జంకి,సూర్యన్యూస్: మండల నూతన ఎస్ఐ గా ప్రవీణ్ రాజ్ శనివారం స్థానిక బెజ్జంకి పోలీస్ స్టేషన్ యందు బాధ్యతలు చేపట్టారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కమిషనరేట్ వీఆర్ నుండి బెజ్జంకి ఠాణా ఎస్ఐగా ప్రవీణ్ రాజ్ బదిలీపై వచ్చారు.ప్రజలు తమ సమస్యలను ఫిర్యాదుల కోసం పోలీస్ స్టేషన్ యందు నేరుగా సంప్రదించాలని.శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా చట్ట పరమైన విధులు నిర్వర్తిస్తానని మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎస్ఐ ప్రవీణ్ రాజ్ కోరారు.

# వాడి వేడిగా సిద్దిపేట అర్బన్ మండల సర్వసభ సమావేశం

- గృహ నిర్మాణాలపై చర్చ.
- సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో.
- సమస్యలపై నిలదీస్తున్న సర్పంచుల ఫోరం అధ్యక్షులు.



సిద్దిపేట అర్బన్, మేజర్ న్యూస్ : సిద్దిపేట మండలం కార్యాలయంలో శనివారం జరిగిన అర్బన్ మండల సర్వసభ్య సమావేశం వాడి వేడిగా కొనసాగింది. గత సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యల సైతం



పరిష్కరించకపోవడంతో ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సర్పంచ్ లు, ఎంపీటీసీలు ఈ సమావేశంలో మాట్లాడుతూ టిఎస్ బి పాస్ ద్వారా కాకుండా మీ సేవ ద్వారా సేవలందించాలని కోరారు. టీఎస్ బి పాస్ తో ఎక్కువ డబ్బులు కట్టాల్సి వస్తుందని అదే మీ సేవ ద్వారా తక్కువ ఖర్చు అవుతుందని గుర్తు చేశారు. గ్రామాలలో నివసించే ప్రజలు గృహ నిర్మాణాల అనుమతి కోసం అధికారులచే సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామకంఠం నిర్మాణాలపై సమస్యలు పరిష్కరించే దిశగా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. గ్రామ పంచాయతీలకు తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ నుండి సెంట్రల్ ఫైనాన్స్ నుండి ఎలాంటి నిధులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. గ్రామపంచాయతీ సఫాయి వర్కర్లకు మూడునెలల నుండి జీతాలు చెల్లించకపోవడంతో విధుల్లోకి రాలేకపోతున్నార అని వాపోయారు. కరెంట్ బిల్లులు కట్టలేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు.అంతేకాకుండా గత కొన్ని రోజుల నుండి లైన్ మెన్ ల కొరత మిషన్ భగీరథ పైప్ లైన్ ఇబ్బంది ఉందని అన్నారు.అనంతరం ఎంపీపీ సవిత ప్రవీణ్ రెడ్డి, ఎంపీడీవో సమ్మిరెడ్డి సభ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జీడిపల్లి కమలాకర్ రావు, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహా చండీ యాగానికి విచ్చేసిన ఎమ్మెల్సీ, ఎఫ్ డి సి చైర్మన్



కొండపాక మేజర్ న్యూస్... కుక్కునూరు పల్లి మండల పరిధిలో గల లకుడారం గ్రామంలో మూడు రోజులపాటు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానినిర్వహించ మూడవరోజు మహా చండీయాగాని నిర్వహించారు ఈ కార్యక్రమానికి డాక్టర్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాప్ రెడ్డి పాల్గొని దేవతలకు పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తుల విరాళాలతో నూతన మహా చండియా నిర్వహించడం శుభ పరిణామం అని మండలం జిల్లా కాకుండా రాష్ట్రం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారి ఆశీర్వాదాన్ని కోరుకున్నామని వారన్నారు యాగంలో 60 మంది దంపతులు పూజలు నిర్వహించారని తెలిపారు గ్రామంలో పరమేశ్వర నందీశ్వర శ్రీ సంతాన నాగేంద్ర స్వామి సమేత విగ్రహ ప్రతిష్ట మహా చండీయాగ కార్యక్రమాన్ని చివరి రోజు నిర్వహించారు అభినందనీయమని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి మార్పు భూమి రెడ్డి రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్ స్థానిక సర్పంచ్ కనక వాయిలయ్య పూల సద్గుణ అమరేందర్ మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ కొట్టాల యాదగిరి వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రేపు మైనార్టీ కార్పొరేషన్‌లకు ఇంటర్వ్యూలు



న్యాల్‌కల్, మేజర్ న్యూస్ : మైనార్టీ కార్పొరేషన్‌కు సంబంధించి దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు ఈనెల 20వ తేదీన మండల కేంద్రమైన ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10గంటల నుంచి కెనరా బ్యాంక్ హద్నూర్ , కొత్తూర్ బ్యాంక్ లకు , మధ్యాహ్నం 1గంటకు ఏపీజీవీబీ చాల్కి, ఎస్‌బిఐ న్యాల్‌కల్ బ్యాంకులకు సంబంధించిన లబ్దిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకట్ రెడ్డి శనివారం నాడు ఓ ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులందరూ విధిగా హాజరు కావాలని ఆయన సూచించారు.

# పార్టీలకతీతంగా సీఎం రిలీఫ్ చెక్కు అందజేత



కొండపాక మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో పేదలు అనారోగ్యానికి గురి కావడంతో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి సీఎం సహాయ నిధి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్నారని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి అన్నారు శనివారం మండల పరిధిలోని రవీంద్ర నగర్ గ్రామానికి చెందిన కనుక చారి గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురి కావడంతో అతనికి 9000 చెక్కును ఎమ్మెల్సీ యాదవ రెడ్డి కార్యాలయంలో అందజేశారు సీఎం సహా నిధి పేదలకు వరం లాంటిది అని ఆయన అన్నారు రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలు అనారోగ్యానికి గురి కావడంతో బాధపడకుండా కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకుని ఉత్సాహంతులుగా ఆరోగ్యవంతులుగా ఉంటున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రవీంద్ర నగర్ బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు కోడెల మల్లేశం గ్రామస్తులు ఉన్నారు